**భారత దేశపు సర్వోన్నత న్యాయస్థానము**
**సివిల్ అప్పీలేట్ అధికారపరిధి**
**సివిల్ అప్పీలు నెంబర్.3644/2020**
**(ఎస్.ఎల్.పి.(సి)నెం.29220/2019 ద్వారా)**

**మెస్సర్స్ అస్సెట్ రికంస్ట్రక్షన్**

**కంపెనీ (ఇండియా) లిమిటెడ్** ...... **అప్పీలుదారు (లు)**

**వెర్సెస్**

**సాగి నారాయణ రాజు** .......**ప్రతివాదు(లు)**

**ఉత్తర్వు**

**లీవ్ మంజూరు చేయనైనది**

2009-2011లో మెస్సర్స్ లలితా సిమెంట్ ఇండస్ట్రీ లిమిటెడ్ వారికి రూ.274 కోట్లు బ్యాంకులు రుణములు మంజూరు చేసినారు. తేదీ 27-08-2012 నాడు సెక్షన్ 13(2) ననుసరించి,సెక్యూరిటైజేషన్మరియు రికంస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అస్సెట్స్ మరియు ఎన్ఫోర్సెమెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ ఏక్టు2002 (ఇక నుండి( 'సర్ఫెసి చట్టం ') రూ. 309.91 కోట్లు చెల్లించవలసినదిగా తేదీ.27-08-2012 నాడు నోటీసు జారీ చేసినారు. మెస్సర్స్ లలితా సిమెంట్ ఇండస్ట్రీ లిమిటెడ్ సెక్షన్ 13(2) క్రింద సెక్యూరిటైజేషన్అప్లికేషన్అయిన ఎస్.ఎ.నెం.477/2012లో **సదరు** నోటీసును సవాలు చేస్తూ డెబ్ట్ రికవరీ ట్రిబ్యునల్ నందు దాఖలు చేసినారు. సదరుఅప్లికేషనునుడెబ్ట్ రికవరీట్రిబ్యునల్కొట్టివేసినది.ఇంతలో మెస్సర్స్ ప్రిమీయర్ గ్లోబల్ లాగస్టిక్ లిమిటెడ్ వారు హైకోర్ట్ ఆఫ్ తెలంగాణ , హైదరాబాద్ నందు మెస్సర్స్ లలితా సిమెంట్స్ ఇండస్ట్రీ లిమిటెడ్ పై పరిసమాప్తి ఉత్తర్వుల కొరకు చర్యలు ప్రారంభించినారు.

తేదీ. 03-08-2015 నాడు హైకోర్టు వారు పరిసమాప్తి ఉత్తర్వులు జారీ చేస్తూ ఆఫిషియల్ లిక్విడేటర్ ను నియమించినారు. తేదీ 10-12-2015 నాడు ఆఫిషియల్ లిక్విడేటర్ కంపెనీ ఆస్తులను తీసుకొనుచూ నోటీసు ఇచ్చి , సదరు ఆస్తులను లాంఛనముగా స్వాధీనపర్చుకొనినారు.

ఈ మధ్యలో తేది. 27-06-2014 నాడు అప్పీలుదారునికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే లోనూ అప్పగించబడినది. సెక్షన్ 14 క్రింద అప్పీలుదారుడు చీఫ్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ ముందు 'సర్ఫెసి' చట్టం క్రింద సదరు ఆస్తిని తీసుకొనుటకు రిసీవరును అపాయింట్ చేసి స్వీకరించ వలసినదిగా అప్లికేషన్ దాఖలు చేసినారు. తేదీ.09-07-2018 నాడు చీఫ్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ వారు అడ్వకేట్ కమిషనరును అపాయింట్ చేసి నందున సదరు ఆస్తిని స్వాధీన పర్చు కొనినారు.

ప్రతివాది సదరు చీఫ్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ వారి ఉత్తర్వులను సవాలు చేస్తూ హైకోర్టు నందు రిట్ పిటిషన్ దాఖలు చేసినారు. తేదీ.06-11-2019 నాడు హైకోర్టు వారు సదరు ఆస్తిని తిరిగి పొందుటకు ఉత్తర్వులు ఇచ్చినారు. హైకోర్టు వారు గమనించినది ఏమనగా చీఫ్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ వారు కంపెనీ కోర్టు (హైకోర్టు) అనుమతి తీసుకోకుండా ఆస్తిని పొందవలసినదిగా ఉత్తర్వులు ఇవ్వకుండా ఉండవలసినది. హైకోర్టు ఇంకను గమనించినది ఎ మనగా అప్పీలుదారుడు చీఫ్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ వద్ద వాస్తవములను సెక్షన్ 14 (సర్ఫెసి) చట్టం క్రింద క్రిమినల్ పిటిషన్ ను చీఫ్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ వద్ద ఇంతకు ముందే మూసివేయబడిన మెస్సర్స్ లలితా సిమెంట్ ఇండస్ట్రీ లిమిటెడ్ విషయము తెలుపకుండా అప్లికేషన్ దాఖలు చేసినాడు. కోర్టు ద్వారా నియమించబడిన ఆఫిషియల్ లిక్వడేటర్ లాంఛనముగా కంపెనీని తీసుకొన్న విషయమును మేజిస్ట్రేట్ గారి దృష్టికి తీసుకొనిరాలేదు.

కంపెనీ కోర్టు వారి అనుమతి తీసుకోకుండా మేజిస్ట్రేట్ వారు ఆస్తిని స్వాధీనపరుచుటకు ఉత్తర్వులు ఇవ్వకూడదు అనే దానిపై ఆధారపడి హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను ఇచ్చినది. ఈ కోర్టు పెగాసిస్ అస్సెట్స్ రికంస్ట్రక్షన్ ప్రవేట్ లిమిటెడ్ మరియు ఇతరులు(2016) 4 ఎస్.సి.సి. 47 సమాప్తిలో చెప్పినది ఏమనగా , అధికారపరిధి "సర్ఫెసి చట్టం" 2002 ననుసరించి , పదిలమైన ఋణదాత , పదిలమైన ఆస్తులను అమ్మటకు దాని అధికారమును వినియోగించు సంధర్భములో, కంపెనీ కోర్టు దాని అధికారపరిధి ఉపయోగించి అట్టి దానిని నియంత్రించజాలవు. కావున మేజిస్ట్రేట్ దాని అధికార పరిధిని వినియోగించు సంధర్భములో సెక్షన్ 14 ననుసరించి "సర్ఫెసి"చట్ట ప్రకారము కంపెనీజడ్జి వారి అనుమతి అవసరము లేకుండానే ఆస్తిని అప్పగించమని చెప్పవచ్చును.

హైకోర్టు వారి మధ్యంతర ఉత్తర్వులు కొట్టి వేయుచూ , హైకోర్టును రిట్ పేటిషన్ ను త్వరతగతిన విచారించవలసినదిగా కోరుచున్నాము.

ఆ విధముగా ఈ సివిల్ అప్పీలు పరిష్కరించబడినది.

(యల్. నాగేశ్వరరావు)
............ న్యాయమూర్తి
(హేమంత్ గుప్తా)
............ న్యాయమూర్తి
(అజయ్ రాస్తొగి)
............ న్యాయమూర్తి

న్యూఢిల్లీ,
నవంబర్, 03,2020

**గమనిక** : స్థానిక భాషలో అనువదించబడిన తీర్పు అతడు ఆమె యొక్క స్థానిక భాషలో అర్ధం . ఇది ఏ ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించరాదు . చేసుకోవడానికి మాత్రమే పరిమితము అనువదించిన స్థానిక భాష తీర్పు మూలమునకు ఆంగ్లములో గల తీర్పు ప్రామాణికమైనది .